## బెల్లంపల్లి చైర్ పర్సన్ , వైస్ చైర్ పర్సన్

# స్థానాలు దక్కించుకున్న కాంగ్రెస్

**జనోదయ, బెల్లంపల్లి, ఫిబ్రవరి 16:**



బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ , వైస్ చైర్ పర్సన్ పీఠాలను కాంగ్రెస్ వశపర చుకుంది. సోమవారం ప్రత్యేక అధికారి , బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ ఆధ్వ ర్యంలో మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ స్థానాల ఎంపి క కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం 10: 30 గంటల సమయంలో భారీ పోలీసు బందోబస్తు మధ్య మహారాష్ట్రలో కాంగ్రెస్ క్యాంపు లో ఎక్స్ అఫీషియో సభ్యులు (ఎమ్మెల్యే) తోపాటు 14 మంది కాంగ్రెస్ కౌన్సిల ర్లు, 5 గురు ఇండిపెండెంట్ అభ్యరు ్థలు, ఒక బీజేపీ అభ్యర్థి ప్రత్యేక బస్సులో మున్సిపల్ కార్యాలయానికి చేరుకొన్నా రు. వారిని పోలీసు బందోబస్తు మధ్య సమావేశ మందిరానికి తరలించారు. ప్రత్యేక అధికారి మనోజ్, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ స్థానాల ఎంపిక నిర్వహణ తీరుపై వారికి అవ గాహన కల్పించారు. కాంగ్రెస్ అధిష్టా నం తమ పార్టీ కౌన్సిలర్లు చేజారి పో కుండా విప్ జారీ చేసింది. మున్సి పల్ చైర్ పర్సన్ స్థానానికి 7 వ వార్డు కౌ న్సిలర్ దావ స్వాతి, వైస్ చైర్ పర్సన్ స్థానానికి 17 వ వార్డు కౌన్సిలర్ రాగం శెట్టి సత్యనారాయణల పేర్లను ప్రకటిం చారు. దీంతో ఎక్స్ అఫీషియో సభ్యులు (ఎమ్మెల్యే గడ్డం వినోద్),14 మంది కాంగ్రెస్, 5గురు ఇండిపెండెంట్, బీజేపీ కి చెందిన ఒకరు మొత్తం 21 మంది చేతులు పైకెత్తి వారికి మద్దతు తెలుపుతూ అంగీకారం తెలిపారు. దీంతో బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ గా దావ స్వాతి, వైస్ చైర్ పర్సన్‌గా రాగం శెట్టి సత్యనారాయణలను ఖరారు చేస్తూ ప్రత్యేక అధికారి మనోజ్ సమావే శంలో ప్రకటించారు. అంతకుముందు సమావేశానికి హాజరైన కౌన్సిలర్లతో పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె.సంపత్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పా ల్గొన్నారు. నూతన మున్సిపల్ పాలకవ ర్గం ఎన్నిక అనంతరం చైర్ పర్సన్ దా వ స్వాతి, వైస్ చైర్ పర్సన్ రాగం శెట్టి సత్యనారాయణలతో కలిసి కౌన్సిలర్లు ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.





## కోరం లేక సమావేశం వాయిదా



**జనోదయ, మందమర్రి ఫిబ్రవరి 16:**
కోరం లేక మున్సిపల్ సమావేశం మంగళవారానికి వాయిదా పడిన ఘటన క్యాతనపల్లిలో చోటు చేసుకుంది. ఇటీవల ని ర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన కౌన్సిల ర్లు సోమవారం ప్రమాణ స్వీకారం చేయడం, అనంతరం నూ తన చైర్మన్ వైస్ చైర్మన్ లను ఎన్నుకోవాల్సి ఉండగా నూత నంగా ఎన్నికైన సభ్యులు నిర్ణీత సమయం ముగిసినప్పటికీ సభ్యులు హాజరు కాకపోవడంతో కోరం లేక సమావేశాన్ని మంగళ వారం కు వాయిదా వేసినట్లు మండల తహసీల్దార్, మున్సిపల్ ప్రత్యేకాధికారి పి సతీష్ కుమార్ శర్మ తెలిపారు.

## చివరి రోజు

## కిటకిటలాడిన బుగ్గ దేవస్థానం



**జనోదయ, బెల్లంపల్లి, ఫిబ్రవరి 16:**
బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో గల శ్రీ బుగ్గరాజరాజేశ్వర స్వామి దేవస్థానం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం రాత్రి కల్యాణ ఘట్టం ముగిసినప్పటికీ సోమవారం రాజరాజేశ్వరునికి భక్తులు బోనా లు సమర్పించేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. బెల్లంపల్లి, తాండూర్, కాసిపేట, నెన్నెల్, భీమిని, కన్నెపల్లి ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దేవస్థానం వద్ద ఉపవాసాలు, జాగరణ చేసిన భక్తులు పుణ్యస్నానాలు ఆచ రించి రాజరాజేశ్వరున్ని దర్శించుకున్నారు. ఇష్ట దైవానికి బోనాలతో మొక్కులు తీర్చుకున్నారు.

## ప్రజాస్వామ్యాన్ని

# ఖూనీ చేసిన కాంగ్రెస్ పార్టీ

**-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ -**

**జనోదయ, మందమర్రి ఫిబ్రవరి 16:**



ప్రశాంత వాతావారావణంలో ప్రజాస్వా మ్య పద్ధతిలో జరిగిన ఎన్నికలను అధి కార కాంగ్రెస్ పార్టీ అపహాస్యం చేస్తు కుట్ర రాజకీయాలు చేస్తుందని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే ,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ అధికార పార్టీ తీరుపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ము న్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన బిఆర్ ఎస్, సిపిఐ అభ్యర్థులు, సిపిఐ పార్టీ నాయకులతో సోమవారం ఆయన ని వాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్యాతనపల్లి చరిత్రలో ఈరోజు దుర్దిన మన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికై న వార్డు కౌన్సిలర్‌లు క్యాతనపల్లి ము న్సిపల్ కార్యాలయానికి వచ్చి ప్రమాణ స్వీకారం చేసి మున్సిపల్ చైర్ పర్సన్ ను ఎన్నుకోకుండా తమ అధికారాన్ని వినియోగించి పోలీసు వారితో మమ్మల్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని అపహా స్యం చేయడమేనని మండిపడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మోస పూరిత హామీ లు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు అసహ్యించుకుంటున్నారని, సింగరేణి చరిత్రలో నేడు జరిగిన సంఘటన మా యని మచ్చగా మిగిలిపోతుందన్నారు. మంగళవారం జరుగనున్న ప్రమాణ స్వీకారాన్ని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకుంటారనే అనుమా నంతో ముందస్తుగా రామగుండం పోలీస్ కమిషనర్‌కు , అదేవిధంగా జిల్లా కలెక్టర్ కు సిపిఐ పార్టీ ఆధ్వర్యం లో వినతిపత్రం ఇవ్వనున్నట్టు, అదేవి ధంగా రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ నాయక త్వం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమి షన్‌కు వినతి పత్రం సమర్పిస్తారని తెలిపారు. రాబోయే రోజులలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెప్తారని ఆయన స్పష్టం చేశారు. అనంతరం సిపిఐ పార్టీ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకోబడిన వార్డు కౌన్సిలర్లను ప్రమా ణ స్వీకారానికి వెళ్లకుండా పోలీసుల ద్వారా అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు, ముం దుగానే 5 వాహనాల నెంబర్లతో సహా అనుమతి తీసుకున్నప్పటికీ పంపించ కుండా నడిచి వెళ్లాలని, ఎన్నికైన కౌన్సి లర్ల ను కారులో నుండి దించడం సరైంది కాదన్నారు. ఎటువంటి అను మతి లేకుండా సుమారు 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలను మున్సిపల్ కార్యాలయం వద్ద ఎలా అనుమతి ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. ప్రజా స్వామ్య బద్ధంగా ఎన్నుకోబడిన నాయ కులను అడ్డుకుంటే ప్రజాస్వామ్య బద్ధం గానే ఎదుర్కొంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, బిఆర్ఎస్, సిపిఐ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పొన్నారం పాఠశాల

## ఉపాధ్యాయునిపై చర్యలు చేపట్టాలి

### విద్యార్థి సంఘాల డిమాండ్



**జనోదయ : మందమర్రి :** మండలంలోని పొన్నారం జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో గణితం ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ విద్యా బోధనలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తు న్నాడని అతనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి తగిన చర్య లు తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అ ధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ కుమార్,ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వా హక అధ్యక్షులు జుమ్మిడి గోపాల్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా విద్యాధికారికి వినతి పత్రం అంద చేశారు.

